అభయాంజనేయ స్వామి 18వ ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 18 వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ ధర్మకర్త బమ్మిడి ఉమా సూర్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి సుప్రభాత సేవ, గణపతి పూజ, శిరిడి సాయి సహిత అభయాంజనేయ స్వామి పంచామృత అభిషేకాలు, హెూమాలు మొదలగు పూజా కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు అలాగే బుధవారం ఆలయం వద్ద సుమారు 5 వేలు మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా భక్తులందరూ విచ్చేసి స్వామి వారి ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై జీవీఎంసీలో వర్క్ షాప్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు సహకరించాలని విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సివిల్ జడ్జి ఎం. వెంకట శేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డి.ఎల్. యస్.ఎ) సంయుక్తంగా జీవీఎంసీతో కలిసి సుస్థిర నీటి నిర్వహణ, ప్లాస్టిక్ మరియు ఘన వ్యర్థ పదార్థాలను నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం అనే అంశంపై వర్క్ షాప్ మరియు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంస్థలను ఉద్దేశించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఆ వ్యర్థాలను అందించేలా ప్రజలు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వేడి వేడి ఆహార పదార్థాలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లలో తీసుకువెళ్లడం ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులు ,సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యుల పరిశోధనలో తేలిందని తెలిపారు. నీటి నిర్వహణ పై మాట్లాడుతూ ఇంకుడు గుంతలను తవ్వి వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను సంరక్షించాలని , మురుగునీటిని నేరుగా సహజ నీటి ప్రవాహాలలోకి విడుదల చేయకుండా వాటిని శుద్ధి కర్మాగారాలలోకి తరలించి మురుగు నీటిని శుద్ధికరణ చేసి పరీక్షలు నిర్వహించి అవి పూర్తిగా శుద్ధి చేయబడ్డాయని నిర్ధారించుకున్నాకే ఆ నీటిని సముద్రంలోకి వదిలేలా పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రతినిధులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల జీవన విధానంలో మార్పులు రావాలని కోరారు. ఈ జీవన విధానం ప్రతి కుటుంబంలోనూ బాల్యం నుండే అవలంబించాలని దాని కోసం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠ్యాంశాలలో వీటి ప్రాముఖ్యతను ప్రచురించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ పై పలు చట్టాలను ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జె .సి శ్రీరామ్ మూర్తి, విశ్రాంత ప్రొఫెసర్లు ఎస్.రామకృష్ణారావు, ఈ. ఉదయభాస్కర్ రెడ్డి, జీవీయంసి అధికారులు, పరిశ్రమల నుండి అధికారులు, జీవీఎంసీ యూసిడి విభాగం నుండి ఆర్.పిలు, జెడి ఫౌండేషన్ ప్రతినిధులు వివిధ ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

వైభోపేతంగా నిత్య కళ్యాణం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య కళ్యాణం వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవ మూర్తి గోవింద రాజ స్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింప జేశారు. నిత్య కళ్యాణము లో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్ర పుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరము స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

మినీ గోకులం బిల్స్‌పై మంత్రి నారా లోకేష్‌కి వినతిపత్రం

జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్ గాడు వెంకటప్పుడు

విశాలాంధ్ర - భీమిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మానవ వనరులు మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ విశాఖపట్నం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్ మరియు భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు కలిసి విశాఖపట్నం ఉమ్మిడి జిల్లా పరిధిలో గల రైతులు పెట్టుకున్న మినీ గోకులం ధరఖాస్తులు,పెండింగులో ఉన్న బిల్స్ ను పరిష్కరించేటట్లు,విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీచేయాలని వినితిపత్రం అందజేయడం జరిగింది అట్లాగే భీమునిపట్నం మండలం లక్ష్మీపురం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రిలోకేష్ ను కోరారు భీమునిపట్నం మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య ఎక్కువగా ఉన్నందువలన అదనపు భవనాలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు అట్లాగే భీమునిపట్నం మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు గూర్చి నిధులు మంజూరు సమస్యలు పై మంత్రి లోకేష్ తో గాడు వెంకటప్పుడు చర్చించినారు లోకేష్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలును పరిష్కరిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పుడుతో పాటు భీమునిపట్నం మండలం లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు మాకాల అప్పారావు భీమునిపట్నం మండలం మజ్జిపేట గ్రామ సర్పంచ్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, సమయపాలన చాలా ముఖ్యం : డైట్ అధ్యాపకుడు త్రినాధరావు

విశాలాంధ్ర - తగరపువలస : స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లా మెట్టను, జేవీ అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాలను భీమునిపట్నం డైట్ సీనియర్ అధ్యాపకుడు సరివల్లి త్రినాధరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఛాత్రోపాధ్యాయుల బోధన ను పరిశీలించారు. విద్యార్థులకు బోధించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియజేశారు. ఛాత్రోపా ధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఛాత్రోపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యసన సామాగ్రిని ప్రదర్శింప చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆయా పాఠశాలల రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు, టీచింగ్ నోట్స్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి సమాధానాలు రాబట్టారు. పాఠశాల పట్ల ఉపాధ్యాయులు కనబరుస్తున్న అంకిత భావాన్ని ప్రశంసించారు. తరళ్ బోధనను పరిశీలించి సూచన చేశారు. వాటి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, జి.వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు రమేష్, రాంబాబు, మల్లిక, సంజీవి, ఛాత్రోపాధ్యాయులు రాహేలు, కృష్ణవేణి, స్రవంతి, ప్రేమ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి లక్ష విరాళం

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్యాన్న విశాఖపట్నం కు చెందిన కలిదిండి సాయి లక్ష్మీ రామణ కుటుంబ సభ్యులు రూబీ1,00,000/-లు నగదు అన్నదానం కౌంటర్ నందు చెల్లించి రశీదు పొందారు. వీరికి ఏఇఓ రాంబాబు, ప్రోటోకాల్ సూపరిండెంట్. విక్రమ్ దాతలకు అన్న ప్రసాద బాండు ను అందజేశారు . తదుపరి దాతకు దర్శనము అనంతరము వేద ఆశీర్వచనం చేయించి, శేష వస్త్రంతో సత్కరించి పర్యవేక్షణ అధికారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఏకాదశి సందర్భంగా స్వర్ణ తులసి దళార్చన వైభవంగా జరిగింది.

న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐ కామేశ్వరరావును సత్కరించిన పెంటమాంబ ఆలయ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల ప్రజల శాంతిభద్రతలు కాపాడటమే మొదటి కర్తవ్యంగా పనిచేస్తానని సీఐ కామేశ్వర రావు అన్నారు. మంగళవారం గ్రామాల పర్యటనలో భాగంగా పెంటమాంబ ఆలయ సముదాయన్ని సందర్శించారు.శ్రీ పెంటమాంబ అమ్మవారి చరిత్ర, పండుగలు విశేషాలు ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు,పూజలు బాగా జరిగేలా చూడాలన్నారు.ఆలయ పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ పరంగా అన్ని వేళల అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పెంటమాంబ ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం సీఐ కామేశ్వర రావుతో పాటు, ట్రాఫిక్ ఎస్ఐ గణపతి, ఏ ఎస్ ఐ ఉమా మహేశ్వర రావులను ఆలయ కమిటీ ప్రతినిధులు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణారెడ్డి, గోందేశీ సత్య రావు, గోందేశీ అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు, గంట్యాడ పైడిరాజు, పిట్ట కుంచరావు, ముద్దుర్తి శ్రీరామమూర్తిలు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతు ఈ సంవత్సరం ఉగాది నుండి ప్రారంభం అయ్యే శ్రీశ్రీ శ్రీ పెంటమాంబ పండుగ, కుంచ మాంబ పండుగ, ఘటాలు ఉత్సవాలు ఘనంగా జరుపుకొనేందుకు పోలీస్ పరంగా సహాయ సహకారాలు అందించాలని సీఐ కామేశ్వర రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సుబ్రహ్మణ్యం శర్మతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల సూత్ర ప్రత్యేక ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర- విశాఖపట్నం : ఇండియన్ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ సూత్రా వివాహ కాలానికి ప్రత్యేక వస్త్రాలతో అద్భుతమైన వెడ్డింగ్ స్పెషల్ ఎడిషన్ విశాఖపట్నం వచ్చేసిందనీ, అనూహ్యమైన అపరిమిత వివాహ షాపింగ్ అనుభవం కోసం సూత్రా ఎగ్జిబిషన్ సందర్శించ వలసినదిగా సూత్రా నిర్వాహకులు కోరారు. సూత్ర ఎగ్జిబిషన్ విశాఖపట్నంలోని నోవాటేల్ హెూటల్‌లో జనవరి 28 నుండి 29 వరకు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈ రెండు రోజులలో దేశం నలుమూలల నుండి 100 పైగా డిజైనర్లు అద్భుతమైన, విను త్నమైన ఆవిష్కరణలతో ప్రదర్శనను నిర్వహిస్తు న్నారన్నారు. బ్రైడల్ కోచర్, ట్రెండింగ్ లెహంగాలు, బెస్పోక్ జ్యువెలరీ, డిజైనర్ క్లచ్‌లు, పాదరక్షలు మరియు ప్రత్యేకమైన గృహా లంకరణ సామగ్రి విస్తృత శ్రేణిని ఈ ప్రదర్శనలో ఉన్నాయన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో 95వ వార్డు అభివృద్ధి కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహకారంతో జీవీఎంసీ 95 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్థానిక కార్పొరేటర్ బీజేపీ సీనియర్ నాయకులు ముమ్మన దేముడు అన్నారు. వార్డు పరిధిలో గల లక్ష్మీపురం సమీపంలోని మారుతినగర్ లో సుమారు 15 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయంలో అన్ని ప్రాంతాలు అన్ని వర్గాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించి నాణ్యత పాటించి పనులు వేగ వంతం చెయ్యాలని, వాటరింగ్ తప్పనిసరి అని కాంట్రాక్టరుకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ పార్వతి, వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర, నాయకులు మద్దాల శ్రీనివాసరావు, కర్రి శివ, కంచిబోయిన వెంకట సంతోష్, కోలని ప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి సంఘం అధ్యక్షులకు నివాళులు అర్పించిన కోరాడ



విశాలాంధ్ర - అనందపురం : మండలంలో కుసులవాడ పంచాయతీ రేగాని గూడెం గ్రామంలో ఆనందపురం మండలం నీటి సంఘం అధ్యక్షులు రేగాని జగ్గు నాయుడు ఇటీవలే మరణించారు. దశదినకర్మ కార్య క్రమంలో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు రాజ బాబుతో పాటు నాయకులు పాల్గొన్నారు.

తాటితూరు గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

విశాలాంధ్ర - తగరపువలస : తాటితూరు గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ ప్రసాద్, మండల వ్యవసాయాధికారి శివకోమలి హాజరయి, ప్రస్తుతం గ్రామంలో ఈ సీజన్లో మొక్కజొన్న, రాగి, నువ్వులు, వరి పంట సాగు చేస్తున్నట్లుగాను, మొక్కజొన్న పంట లో అక్కడక్కడా కత్తెర పురుగు ఉన్నట్లు గుర్తించి, పురుగు తొలిదశలో ఉంటే 5శాతం వేపగింజల కషాయం లేదా వేప నూనె 1500 5 మిల్లీ లీటరు 1 లీటరు చొప్పున నీటిలో కలిపి పిచికారి చేయాలని, పురుగు తొలి దశలో ఉన్నప్పుడు ఉధృతి తక్కువగా ఉన్నట్లయితే క్లోరోపైరీఫాస్ 2.5 మి . లీ. లేదా క్వినాల్ ఫాస్ 2 మి .లీ. లీటర్ నీటికి చొప్పున కలిపి మొవ్వులలో పిచికారి చేయాలనీ తెలిపిరి. అనంతరం రైతులకు 66 రకం నువ్వులు విత్తనాలు ను జాతీయ ఆహారభద్రత పథకం లో భాగంగా 50% సబ్సిడీలో అందించడం జరిగింది.తదుపరి పొలంలో రైతులకు మొబైల్ లో అనే ఇన్స్టాల్ చేసుకొని దాని ద్వారా తెగుళ్ల ను పురుగులు గుర్తించి సలహాలు ను తెలుసుకోవటం ఎలాగో చేసి చూపించటం జరిగింది. వీరితో పాటు రైతుసేవ కేంద్రం సిబ్బంది వాసంతి, రమేష్, హరీష్ ,రమేష్, కృపామణి పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యక్షులుగా డాక్టర్ చీడి విష్ణుమూర్తి

విశాలాంధ్ర - భీమిలి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల విశాఖ జిల్లా సంఘానికి అధ్యక్షునిగా డాక్టర్ చీడి విష్ణుమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డాక్టర్ వివిఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్దిలపాలెంలో నిర్వహించిన ఎన్నికలలో డాక్టర్ చీడి విష్ణు మూర్తిని జిల్లా అధ్యక్షునిగా అధ్యాపకులు ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఎన్నికల పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఎం వి రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సబ్బవరం, గణిత శాస్త్ర అధ్యాపకులు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ చీడి విష్ణుమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నంలో వైస్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గత మూడు పర్యాయాలు గెజిటెడ్ అధ్యాపకుల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం విశేషం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రోణంకి మంజుల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆయనను అభినందించారు.

కరణం ధర్మశ్రీకి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పెందుర్తి : వై.ఎస్.ఆర్.సి.పి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైసిపి అధికార ప్రతినిధి అన్నం రెడ్డి అదీప్ రాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గాజువాకలో గల ధర్మ శ్రీ నివాసానికి రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, బి.సి సెల్ అధ్యక్షులు కొటాన రాము, అంతకపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెందుర్తి మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి శ్రీను, పెందుర్తి మండలం వైస్ ఎంపిపి చిరికి దేముడు, గొల్లలపాలెం సర్పంచ్ మెపాడ అప్పారావు, అనకాపల్లి జిల్లా యువజన అధ్యక్షులు పాలి శెట్టి సురేష్ రాజ్, వాలి మెరక సర్పంచ్, మెంటి మహేష్, దాశరిసత్తిబాబు, రాపర్తి మాదవరావు, చొప్పనాగరాజు, బోర్రయ్య, అప్పికోండ మహాలక్ష్మి నాయుడు, సుందరపు అప్పారావు, జొబుదాసు (చిన్ని),పైడి రెడ్డి,మద్ది శ్రీను,వేపాడ శ్రీను, రఘు, రాంబాబు తదితర నాయకులతో కలిసి వెళ్లిన అదీప్ రాజ్, ఆయన్ను శాలువాతో సత్కరించి పూలమాల అందించి అభినందనలు తెలియజేశారు. ధర్మ శ్రీ ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అదీప్ రాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

అవార్డులు బాధ్యతలు పెంచుతాయి

విశాలాంధ్ర - పద్మనాభం : భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రుపాకుల రవికుమార్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలోపద్మనాభ మండలం తాసిల్దార్ కాకర ఆనందరావు కి విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ఉత్తమ అధికారిగా మెరిట్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండలం అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కాకర ఆనందరావుకి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాసిల్దారు గారికి గణతంత్ర పురస్కారము లభించటం ఆనందదాయకమని పని పట్ల అంకితభావము కనపరిచిన వారికి పురస్కారమందటము సంతోషమన్నారు. రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ అవార్డులు బాధ్యతలు పెంచుతాయని కార్య దక్షత కలవారిని వరిస్తాయని ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పని చేయు ప్రతి అధికారికి అనతి కాలంలో ఉన్నత పదవులు లభిస్తాయని, ఈ సందర్భంగా తాసిల్దారుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ అప్పారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, పాలూరి కృష్ణారావు, మత్స సోమేశ్వరరావు, సిరపురపు వెంకట రావు, మరగడ గౌరీ రెడ్డి, కంటుబోతు సత్యవతి, గద్దె అప్పలనాయుడు పాల్గొన్నారు.

విశాఖ పోర్ట్‌లో అట్టహాసంగా ఆల్ ఇండియా మెజర్ పోర్ట్స్ కేరం ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా మెజర్ పోర్ట్స్ కేరం ఛాంపియన్‌షిప్ 2024-25ను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. నేటి నుంచిమూడు రోజులపాటు జరగనున్న ఈ చాంపియన్ షిప్ ను పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్‌టీఎస్, ఎఐఎంపీ జెండాను ఆవిష్కరించి, బెలూన్లను విడుదల చేయడం ద్వారా చాంపియన్ షిప్ ను మంగళవారం పోర్ట్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. కేరెమ్స్ ఛాంపియన్‌షిప్ 28 నుంచి 30 జనవరి 2025 వరకు మూడు రోజుల పాటు జరగనుంది. ఇందులో ముంబై, దీందయాల్, కోలకతా, చెన్నై, పారాదీప్, జవహర్లాల్ నెహ్రూ, న్యూ మంగళూరు, కామరాజార్, మరియు హెూస్ట్ పోర్ట్ విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సహా తొమ్మిది ప్రధాన పోర్టుల నుండి ఆటగాళ్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని అన్నారు. కేరం ఆట ఆడటానికి అవసరమైన నైపుణ్యం, సాధన మానసిక ఆనందాన్ని పెంపొందిస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా క్యారమ్స్ కు పెరుగుతున్న ఆదరణను ఆయన వివరించారు. ప్రతి ఒక్క ఆటగాడు క్రీడాస్ఫూర్తితో పాల్గొని విశాఖపట్నం పోర్ట్ అందించిన ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆటగాళ్లందరికీ విజయవంతమైన టోర్నమెంట్ కావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన అంతర్జాతీయ స్థాయి కేరం ఆటగాడు జనార్ధన్ రెడ్డి ని డిప్యూటీ చైర్ పర్సన్ సత్కరించి రాబోయే టోర్నమెంట్లలో విజయాలు సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ విభాగాధిపతులు, అధికారులు మరియు మేజర్ పోర్టుల ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ సమాచారం వీపీఏ కార్యదర్శి టీ. వేణుగోపాల్ మీడియాకు విడుదల చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొద్దపు బంగారాజు

విశాలాంధ్ర - ఆనందపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బోద్ధపు బంగారు రాజు ఎన్నికయ్యారు. ఆదివారం తిరుపతిలో యూత్ హాస్టల్లో నిర్వహించిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర కమిటీ నియామకంలో రాష్ట్ర ఉప అధ్యక్షులుగా బొద్దపు బంగా రాజును ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి నియమించారు. బంగారాజు ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన వ్యక్తి అదే గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 సంవత్సరాలు పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా సేవలు అందించి. ఎన్నో స్వచ్ఛంద సంస్థలను పాఠశాలలకు పూర్వ విద్యార్థులను కలుపుకుంటూ పాఠశాలకు విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు చేసేవారు. వారి సేవాలను గుర్తించి ప్రజా సంకల్ప వేదిక బంగారాజు నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బంగారాజు మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానని నా సేవలను గుర్తించిన జాతీయ అధ్యక్షులకు, మిగతా కమిటీ మెంబర్లు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు పౌర గ్రంథాలయంలో డి.రాజా ప్రసంగం

విశాలాంధ్ర - విశాఖ : సీపీఐ శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని పౌర గ్రంథాలయంలో 'ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర - భవిష్యత్తు సవాళ్లు' అనే అంశంపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశామని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రసంగిస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, సానుభూతిపరులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

పేదలపాలిట కల్పతెరువు అన్నక్యాంటీన్

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : పేదప్రజల ఆకలి తీర్చడం కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా నడుస్తున్నాయని, ప్రజల స్పందన కూడా బ్రహ్మాండంగా ఉందని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. మంగళవారం భీమిలి జోన్ 3వ డివిజన్లో ఉన్న అన్న క్యాంటీన్ ను గంటా నూకరాజు పరిశీలించి సహచరులతో కలసి భోజనం చేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భోజనం మంచి రుచిగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ ఆలోచనతో అయితే అన్న క్యాంటీన్‌లు పెట్టారో అది విజయవంతం అయిందని చెప్పవచ్చని అన్నారు. పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం 5 రూపాయలకే అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నాసరే పేద ప్రజల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీ పడటం లేదని అన్నారు. అన్న క్యాంటీన్ నిర్వాహకులు కూడా సమయపాలన పాటిస్తూ వచ్చిన వారిని మంచిగా ఆధరిస్తున్నారని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, జల గడుగుల మురళి, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, గండిబోయిన పోలిరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

నా క్లయింటు: విశాఖ జిల్లా MVP కాలనీకి చెందిన బండి వీరభద్రరావు s/o బండి క్రిష్ణమూర్తి గారి భార్య శ్రీమతి బండి వెంకట లక్ష్మి గారికి నేపాల్ కృష్ణదాస్ గారి వలన మధురవాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన దస్తా వేజు నెం: 2677/2022 యొక్క లింకు క్రయ దస్తావేజు నెం.1347/1994ను నా క్లయింటు MVP కాలనీ నుండి మధురవాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్ద జెరాక్స్ తీయించి దగ్గరలో ఉన్న మీ సేవ వద్దకు వెళ్లే చూడగా డాక్యు మెంట్ పోయినది. పై దస్తావేజు దొరికిన యెడల ఈ అడ్రసు డో.నెం. 1-94-4/2రు, గిరిజన భవన్ దరి ఎంవీపీ కాలనీ, విశాఖ పట్నం-17 నందు అందజేయగలరు.

ఎస్.సంతోష్‌కుమార్,
MA, MA, LLB అడ్వకేట్, విశాఖపట్నం,
9908077967

ఫ్లెక్సిబుల్ ఫైనాన్సింగ్ అప్షన్లతో విద్యార్థులకు టాటా క్యాపిటల్ మద్దతు

విశాలాంధ్ర - విశాఖపట్నం : రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్న ప్రస్తుత తరుణంలో, టాటా గ్రూప్ వారి ఫ్లాగ్‌షిప్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టీసీఎల్) తన విద్యా రుణ ఆఫర్లతో కుటుంబాల ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి అడుగులు వేస్తోంది. మేనేజ్ మెంట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ (క్యాట్, ఎక్స్ ఏటీ, స్నాప్), విదేశాల్లో ఉన్నత విద్యకు ప్రామాణిక పరీక్షలు (జీఆర్, శాట్, జీమ్యాట్), ఇంగ్లీషు భాష ప్రావీణ్య పరీక్షలు (ఐఈఎల్ టీఎస్, టోఫెల్) వంటి క్లిష్టమైన పోటీ పరీక్షల ఫలితాలు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం మంచి కోర్సులను ఎంచుకుంటున్నారు. విద్యా ఖర్చుల భారాన్ని తగ్గించడానికి రూపొందించిన టాటా క్యాపిటల్ వారి విద్యా రుణాలు రూ.85 లక్షల వరకు పూచీకత్తు లేకుండానే అందుతాయి. మొత్తం చదువుకయ్యే ఖర్చును కవర్ చేయడానికి రూ.2 కోట్ల వరకు సెక్యూర్డ్ రుణాలను అందిస్తాయి. ట్యూషన్ ఫీజులు, జీవన ఖర్చులు, స్టడీ మెటీరియల్, ఇతర ఖర్చులతో సహా విస్తృత శ్రేణి ఖర్చులను కవర్ చేసే దేశీయ, విదేశీ విద్యా అవసరాలను ఈ సంస్థ తీరుస్తుంది.

నిర్మాణ సామాగ్రితో వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద నిర్మాణ సామగ్రి ఎక్స్‌పో అయిన వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025, ఏప్రిల్ 13 నుండి 16, 2025 వరకు న్యూఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక యశోభూమి ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుందని నిర్వాహకులు చెప్పారు. 50,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ఎక్స్‌పో 150,000 కంటే ఎక్కువ దేశీయ సందర్శకులను మరియు 2,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ కొనుగోలుదారులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది ప్రపంచ సహకారాలు వ్యాపార వృద్ధికి ఒక డైనమిక్ వేదికను సృష్టిస్తుందనీ, ఇన్నోవేషన్ ఎక్సలెన్స్‌ను ప్రదర్శిస్తోందన్నారు. వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ ఐకాన్ సునీల్ శెట్టి వ్యవహరించనున్నారన్నారు. పరిశ్రమకు దాని ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025లో 600 మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటారనీ చెప్పారు.

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో స్కోడా కైలాక్

విశాలాంధ్ర - విశాఖపట్నం : స్కోడా ఆటో ఇండియా మొట్టమొదటి సబ్-4 మీటర్ ఎస్‌యువి (ఎస్ యు వి) కైలాక్, అధికారికంగా భారతీయ రహదారులపైకి వచ్చింది. ఇది బ్రాండ్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. దీని విడుదలతో, కైలాక్ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఎస్‌యువి మార్కెట్‌లో స్కోడాకు కొత్త క్షితిజాలను తెరుస్తుంది. ఎక్కువ డిమాండ్ కలిగిన సబ్-4 మీటర్ల విభాగంలో బ్రాండ్ మొదటి సమర్పణ. ఇది స్కోడా కొత్త మోడరన్ సాలిడ్ డిజైన్ లాంగ్వేజ్‌ను ప్రదర్శించిన భారతదేశంలో మొదటి మోడల్. ఇది దృఢత్వం, కార్యాచరణ మరియు ప్రామాణికతను చాటి చెబుతుంది. వినియోగదారులకు డెలివరీలు, టెస్ట్ డ్రైవ్‌లు నేటి నుంచి అందుబాటులోకి వచ్చాయి. స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా వివరాలు తెలిపారు.

రైల్వే జోన్ కార్యచరణే అతిపెద్ద సవాల్

అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు చలాసాని గాంధీ

విశాలాంధ్ర : విశాఖ సిటీ : దక్షిణకోస్తా రైల్వే జోను విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా కార్యాచరణలోనికి రావడమే ప్రస్తుతం అతిపెద్ద సవాల్ గా అని అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య (ఎ.ఐ.ఆర్.ఎఫ్) మాజీ ఉపాధ్యక్షులు చలసాని గాంధీ అన్నారు. మంగళవారం ఆయన విజయపులకల సమావేశం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఆశాదీపంగా మారిన రైల్వే జోన్ కొత్త జోనల్ కార్యాలయానికి జనవరి 8న ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు శంఖుస్థాపన చేసారన్నారు. దీన్ని 4 దశాబ్దాల ఉద్యమంలో అత్యంత కీలక ఘట్టంగా వర్ణించిన ఆయన అసలైన సవాళ్ళు ఇప్పుడే మొదలయ్యాయన్నారు. జోనల్ కార్యాలయ భవనం ఆరీలోవలో ఉంటుందా లేదా రైల్వేస్టేషనికి సమీపంలోని వైర్లెస్ కాలనీలో ఉంటుందా? వాల్తేర్ డివిజన్ని కొనసాగిస్తారా? కొనసాగిస్తే డివిజన్ సరిహద్దులు ఇతర విదివిధానాలు నానాలు ఏంటీ? జోనల్ కార్యాలయం నిర్మాణ పనులు ఎప్పటి నుంచి ప్రారంభం అవుతాయి? పోస్టుల కేటాయింపులు, ఉద్యోగుల సర్దుబాట్లు, ఆస్తుల పంపకాలు ఎలా ఉంటాయి.. ఇలా కార్యాచరణలు అనేక సందేహాలు ఉన్నాయన్నారు. ఒక పక్క ఈస్టు కోస్టు రైల్వే జోన్లో నూతనంగా ఆవిర్భవించిన రాయగడ డివిజన్ కార్యరూపం దాల్చడానికి శరవేగంగా పనులు జరుగుతున్నాయని, కొత్తగా డివిజనల్ రైల్వే మేనేజర్ (డి.ఆర్.ఎం) కూడా అక్కడ బాధ్యతలు స్వీకరించారని, మరోవైపు వాల్తేర్ డివిజన్ నుంచి వివిధ విభాగాలకు చెందిన వందలాది పోస్టులు రాయగడ కేంద్రంగా ఉన్న కొత్త డివిజనికి తరలించడానికి రంగంసిద్ధం అయ్యిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జట్లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయానికి స్పష్టమైన నిధులకేటాయింపులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా రాష్ట్రంలోని 25 మంది పార్లమెంటు సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులు, గట్టిగా కృషి చేయాలని సూచించారు.

పేదల కోసమే సిఎస్ఆర్ నిధులు

విశాలాంధ్ర - మల్కాపురం : సిఎస్ఆర నిధులను స్థానికులకు ఉపయోగపడే రీతిలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద విద్యార్థులకు విద్యను అందించడమే తమ సంస్థ అధ్యయమని టీఎం హెచ్ఆర్ రెడ్డిపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు మంగళవారం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సి ఎస్ ఆర్ నిధులు స్థానికంగా నివాసం ఉంటున్న గ్రామాలకు విద్య ఆరగ్యం వంటి వాటికి ప్రాధాన్యతీస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టగలుగుతున్నామని గత ఏడాది 2023-24 సంవత్సరం గాను మూడు కోట్లు వెక్కించగలిగామని నేడు ఆ వ్యా యాయాన్ని నాలుగు కోట్ల తో పోల్ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చెబుతున్నామని దీనిలో స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు దీంతోపాటు విద్య అందని పేద విద్యార్థులకు స్కాలర్షిప్పు వంటివి సంస్థ ద్వారా ప్రోత్సాహకాలు అందించి వారి ఉన్నత అభివృద్ధికి దోహదపడుతున్నారు అదే విధంగా ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి, లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు తగు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు స్థానికుల సహకారంతో ఇవన్నీ సమకూర్చేందుకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సి ఎస్ ఓ నారాయణ పుత్రుడు, డిప్యూటీ మేనేజర్ హెచ్ ఆర్ శ్రీకాంత్, పిఆర్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.